# రాష్ట్ర లోడ్ డిస్పాచ్ సెంటర్(ఎస్ఎల్‌డీసీ)

# వార్షిక రుసుము & నిర్వహణ చార్జీలు

ఆర్థిక సంవత్సరం 2014-15 నుంచి 2018-19 వరకు

## ఉత్తర్వు

## తేది: 09-05-2014

# ఆంధ్రప్రదేశ్

# విద్యుత్ నియంత్రణ మండలి

**11-4-660,4వ మరియు 5వ అంతస్తులు, సింగరేణి భవన్, రెడ్‌హిల్స్, హైదరాబాద్ 500 004**

**ఫోన్ నెం.(040)23397625/381/399  ఫ్యాక్స్ నెం.(040)23397378/489**

**వెబ్‌సైట్:** www.aperc.gov.in

# విషయ సూచిక


| అధ్యాయం | వివరణ | పేజీనెం. |
|---|---|---|
| అధ్యాయం-1 | ఉపోద్ఘాతం | 2 |
| అధ్యాయం-2 | 1వ నియంత్రణ కాలానికి సంబంధించి వ్యయ సర్దుబాటు (2006-07 నుంచి2008-09ఆర్థిక సంవత్సరం వరకు) | 6 |
| అధ్యాయం-3 | 3వ నియంత్రణ కాలానికి ఎంవైటీ ప్రతిపాదనలు (2014-15 నుంచి2018-19ఆర్థిక సంవత్సరం వరకు) | 9 |
| అధ్యాయం-4 | సాధారణ ప్రజానీకం లేవనెత్తిన అంశాలు, ఏపీట్రాన్స్‌కో సమాధానాలు | 14 |
| అధ్యాయం-5 | కమిషన్ విశ్లేషణ మరియు ప్రతిపాదనలపై నిర్ణయాలు | 21 |

# అనుబంధాలు


| అనుబంధం | వివరణ | పేజీ నం. |
|---|---|---|
| అనుబంధం-ఎ | 3వ నియంత్రణ కాలానికి ఎస్ఎల్‌డీసీ వార్షిక రుసుము మరియు నిర్వహణ చార్జీల ప్రణాళిక | 28 |
| అనుబంధం-బి1 | 04.12.2013న డెక్కన్ క్రానికల్& ది హిందూ పత్రికల్లో ఏపీట్రాన్స్‌కో ద్వారా ప్రచురించిన బహిరంగ ప్రకటన నకలు | 29 |
| అనుబంధం-బి2 | 04.12.2013న ఆంధ్రజ్యోతి& నమస్తే తెలంగాణ దిన పత్రికల్లో ఏపీట్రాన్స్‌కో ద్వారా ప్రచురించబడిన బహిరంగ ప్రకటన నకలు | 30 |
| అనుబంధం-బి3 | 21.01.2014న బహిరంగ విచారణకు హాజరై ఏపీట్రాన్స్‌కో ప్రతిపాదనలపై అభ్యంతరాలు/సూచనలు వ్యక్తం చేసిన వారి జాబితా | 31 |
| అనుబంధం-సి | మునుపటి ఆదేశాలు మరియు తాజా ఆదేశాల జాబితాలు | 33 |
| అనుబంధం-డి | 3వ నియంత్రణ కాలానికి ఉత్పాదక సామర్థ్యం(మెగావాట్లలో) | 34 |
| అనుబంధం-ఇ | 3వ నియంత్రణ కాలానికి మూలధన వ్యయం,అవశేష మూలధన వ్యయం వివరాలు | 41 |
| అనుబంధం-ఎఫ్ | 3వ నియంత్రణ కాలానికి మూలధన పెట్టుబడి ప్రణాళిక(రూ.కోట్లలో) | 43 |
| అనుబంధం-జి | ఉత్పాదక సామర్థ్యం(మెగావాట్లలో) తులనాత్మక ప్రకటన | 44 |
| అనుబంధం-హెచ్ | మూలధన వ్యయం(రూ.కోట్లలో) తులనాత్మక ప్రకటన | 45 |
| అనుబంధం-ఐ | నిర్వహణ వ్యయం(రూ.కోట్లలో) తులనాత్మక ప్రకటన | 46 |
| అనుబంధం-జే | డిస్కంల వార్షిక ఫీజు మరియు నిర్వహణ చార్జీల తులనాత్మక ప్రకటన | 47 |

# పట్టికలు


| పట్టికసంఖ్య | వివరణ | పేజీ నెం. |
|---|---|---|
| పట్టిక 2.1 | 1వ నియంత్రణ కాలానికి ఏపీఈఆర్‌సీ ఆమోదించిన సంవత్సరం వారీ వార్షిక రుసుము మరియు నిర్వహణ చార్జీలు | 6 |
| పట్టిక2.2 | 1వ నియంత్రణ కాలపు సంవత్సరాల్లో వాస్తవ వ్యయం మరియు ఆదాయం | 7 |
| పట్టిక2.3 | 1వ నియంత్రణ కాలానికి ఏపీఈఆర్‌సీ ఖరారు చేసిన ఆదాయ వ్యయాల సర్దుబాటు | 7 |
| పట్టిక3.1 | అంచనావేయబడిన ఉత్పాదక సామర్థ్యాలు(మెగావాట్లలో) | 10 |
| పట్టిక3.2 | మూలధన పెట్టుబడి(రూ.కోట్లలో) | 11 |
| పట్టక3.3 | 3వ నియంత్రణ కాలానికి మూలధన వ్యయం(రూ.కోట్లలో) | 11 |
| పట్టిక3.4 | నిర్వహణ వ్యయాలు(ఆపరేటింగ్& మెయింటెనెన్స్)(రూ.కోట్లలో) | 12 |
| పట్టిక3.5 | వార్షిక రుసుము మరియు నిర్వహణ చార్జీలు | 13 |
| పట్టిక4.1 | వార్షిక జమాఖర్చుల స్థాయి వివరాలు | 15 |
| పట్టిక 5.1 | ఏపీఈఆర్‌సీ: అంచనావేసిన ఉత్పాదక సామర్థ్యాలు(మెగావాట్లలో) | 21 |
| పట్టిక 5.2 | ఏపీట్రాన్స్‌కో ప్రతిపాదించిన సంవత్సరం వారీ పెట్టుబడి- కమిషన్ ఆమోదించిన పెట్టుబడి(రూ.కోట్లలో) | 22 |
| పట్టిక 5.3 | ఏపీట్రాన్స్‌కో సమర్పించిన,కమిషన్ ఆమోదించిన ఏడాదివారీ మూలధన వ్యయం (రూ.కోట్లలో) | 23 |
| పట్టిక 5.4 | ఏపీఈఆర్‌సీ:3వ నియంత్రణ కాలానికి మూలధన వ్యయం(రూ.కోట్లలో) | 24 |
| పట్టిక 5.5 | ఏపీట్రాన్స్‌కో సమర్పించిన, కమిషన్ ఆమోదించిన వార్షిక ఓ&ఎం వ్యయాలు(రూ.కోట్లలో) | 25 |
| పట్టిక 5.6 | ఏపీఈఆర్‌సీ: వార్షిక రుసుము మరియు నిర్వహణ చార్జీలు | 26 |

# సంక్షిప్తనామాలు

| | |
|---|---|
| ఎ& జి | పరిపాలన మరియు సాధారణ |
| ఎ.పి/ఏపీ | ఆంధ్ర ప్రదేశ్ |
| ఏజీ | అకౌంటెంట్ జనరల్ |
| ఏపీఈఆర్సీ | ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి |
| ఏపీజెన్కో | ఆంధ్రప్రదేశ్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ |
| ఏపీజీపీసీఎల్ | ఆంధ్రప్రదేశ్ గ్యాస్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ |
| ఏపీట్రాన్స్కో | ట్రాన్స్మిషన్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ |
| ఏఆర్ఆర్ | వార్షిక ఆదాయ అవసరం |
| బిఎస్ఈఎస్ | బోంబే సబర్బన్ ఎలక్ట్రిక్ సప్లై |
| సీఏజీఆర్ | కాంపౌండ్ యాన్యువల్ గ్రోత్ రేట్ |
| సీఈఆర్సీ | కేంద్ర విద్యుత్ నియంత్రణ కమిషన్ |
| సీపీఐ | వినియోగదారుల సూచి |
| సీజీఎస్ | కేంద్ర ఉత్పత్తి కేంద్రాలు |
| సీఆర్. | క్రోర్(కోటి రూపాయలు) |
| డీఏ డియర్నెస్ అలవెన్స్ | కరువు భత్యం |
| డిస్కం | డిస్ట్రిబ్యూషన్ కంపెనీ–విద్యుత్ పంపిణీ సంస్థ |
| డీఎస్టీపీపీ | దామోదం సంజీవయ్య థర్మల్ విద్యుత్ కేంద్రం |
| ఈఎంఎస్ | ఎనర్జీమేనేజ్మెంట్ సిస్టం |
| ఎఫ్సీసీ | ఫైనాన్షియల్ కంప్లీషన్ సర్టిఫికెట్ |
| ఎఫ్పీటీ | ప్రతిపాదిత థరల సమర్పణ |
| ఎఫ్వై | ఆర్థిక సంవత్సరం |
| జీవోఏపీ | గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్–ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము |
| ఐపీపీ | స్వతంత్ర విద్యుత్ ఉత్పాదకాలు |
| కేటీపీపీ | కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ |
| కేటీపీఎస్ | కొత్తగూడెం థర్మల్ పవర్ ప్లాంట్ |
| ఎల్ఎస్ఆర్ | దిగువల సీలేరు పవర్ స్టేషన్ |
| ఎల్వీఎస్ | ఎల్వీఎస్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్ |
| ఎంఏపీఎస్ | మద్రాస్ ఆటోమేటిక్ పవర్ స్టేషన్ |

# సంక్షిప్తనామాలు

| | |
|---|---|
| ఎంపీపీ | మినీ పవర్ ప్రాజెక్టు |
| ఎంయూ | మిలియన్ యూనిట్స్ |
| ఎండబ్ల్యూ | మెగావాట్ |
| ఎంవైటీ | బహుళ వార్షిక ధరలు |
| ఎన్‌పీసీ | అణు విద్యుత్ కేంద్రం |
| ఎస్ఎల్ఎల్‌సీపీహెచ్ | నాగార్జునసాగర్ ఎడమ కాలువ విద్యుత్ కేంద్రం |
| ఎస్ఎస్‌పీహెచ్ | నాగార్జున సాగర్ పవర్ స్టేషన్ |
| ఎన్ఎస్ఆర్‌సీపీహెచ్ | నాగార్జున సాగర్ కుడి కాలువ విద్యుత్ కేంద్రం |
| ఎన్‌టీపీసీ | నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ |
| ఓ&ఎం | ఆపరేషన్ మరియు మెయింటెనెన్స్ |
| ఓ.పీ | ఒరిజినల్ పిటిషన్ |
| పీఏబీఆర్ | పెన్నా అహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ |
| పీసీసీ | ప్రాజెక్ట్ కంప్లీషన్ సర్టిఫికెట్ |
| ఆర్&ఎం | మరమ్మతులు మరియు నిర్వహణ |
| ఆర్ఏసీ | నియంత్రణ వ్యవహారాల సెల్ |
| ఆర్ఎస్ | రూపాయలు |
| ఆర్‌టీపీపీ | రాయలసీమ థర్మల్ పవర్ స్టేషన్ |
| ఆర్‌టీఎస్ | రామగుండం థర్మల్ స్టేషన్ |
| ఎస్ఏసీ | రాష్ట్ర సలహా సంఘం |
| ఎస్‌సీఏడీఏ | పర్యవేక్షణ నియంత్రణ మరియు డేటా సేకరణ |
| ఎస్ఎల్‌డీసీ | స్టేట్ లోడ్ డిస్పాచ్ సెంటర్ |
| ఎస్ఆర్ | సదరన్ రీజియన్ |
| ఎస్ఎస్ఎల్ఎం | శ్రీశైలం రైట్ కెనాల్ పవర్ స్టేషన్ |
| ఎస్ఎస్ఎల్ ఎంఎస్‌సీపీహెచ్ | శ్రీశైలం లెఫ్ట్ కెనాల్ పవర్ స్టేషన్ |
| ఎస్‌టీయూ | స్టేట్ ట్రాన్స్‌మిషన్ యుటిలిటీ |
| యు/ఎస్ | అండర్ సెక్షన్ |
| యూఎల్‌డీసీ | యూనిఫైడ్ లోడ్ డిస్పాచ్ సెంటర్ |

# సంక్షిప్తనామాలు

| | |
|---|---|
| యూఎస్ఎల్ | ఎగువ సీలేరు పవర్ హౌస్ |
| వీటీపీఎస్ | విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్<br>(డా.నార్లతాతారావు థర్మల్ పవర్ స్టేషన్) |
| డబ్ల్యూపీఐ | టోకు ధరల సూచి |

# ఆంధ్ర ప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్

## హైదరాబాద్

**తేదీ: 09-05-2014**

**సమక్షం**

**డా.వి. భాస్కర్, ఛైర్మన్**

**శ్రీ ఆర్ అశోకాచారి, సభ్యులు**

**శ్రీ పి.రాజగోపాల్ రెడ్డి, సభ్యులు**

**2013వ సంవత్సరపు ఓపీ నెం. 61**

రాష్ట్ర లోడ్ డిస్పాచ్ సెంటర్ ప్రతినిధిగా ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ లిమిటెడ్
....దరఖాస్తుదారు

మూడవ నియంత్రణ వ్యవధి అయిన 2014–15 ఆర్థిక సంవత్సరం నుంచి 2018–19 ఆర్థిక సంవత్సరం వరకు స్టేట్ లోడ్ డిస్పాచ్ సెంటర్ (ఎస్ఎల్‌డీసీ) కార్యకలాపాల నిమిత్తం వార్షిక రుసుము మరియు నిర్వహణ చార్జీల ఖరారు కోసం దరఖాస్తుదారుడు 2013 నవంబర్30న కమిషన్‌కు దరఖాస్తు దాఖలు చేయడమైనది. ఈ దరఖాస్తుపై 21.01.2014న హైదరాబాద్‌లో బహిరంగ విచారణ జరపబడింది. పలువురు విద్యుత్ వినియోగదారులు, విద్యుత్ ఉత్పాదకులు,వివిధ వినియోగదారుల సంఘాలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ బహిరంగ విచారణలో తమతమ అభిప్రాయాలను తెలియపరిచారు. ఈ రోజు వరకు వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న కమిషన్ ఈ దిగువ ఉత్తర్వును జారీ చేయడమైనది.

# ఉత్తర్వు

# అధ్యాయం-1

# ఉపోద్ఘాతం

1. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం(2014వ సంవత్సరపు నెం.6)(ఇక నుంచి చట్టం అని పేర్కొనబడుతుంది) 1.3.2014న నోటిఫై చేయబడిందని కమిషన్ గుర్తించడం జరిగింది. చట్టంలోని 3వ అధికరణ ప్రకారం అపాయింటెడ్ డే నాడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయబడుతుంది. 2014,జూన్2వ తేదీని అపాయింటెడ్ డేగా ప్రకటించడం జరిగింది. అందువల్ల 2.6.2014న రెండు రాష్ట్రాలు -ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు అస్తిత్వంలోకి వస్తాయి.

2. ఎస్ఎల్‌డీసీ కార్యకలాపాల కోసం ఏపీట్రాన్స్‌కో దాఖలు చేసిన ప్రతిపాదనల ఆధారంగా కమిషన్ ప్రస్తుత అవిభాజ్య ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికిగాను ఎస్ఎల్‌డీసీ వార్షిక చార్జీలు మరియు నిర్వహణ చార్జీలను నిర్ధారించడం జరిగింది.

3. 2014,జూన్2వ తేదీ తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం(2014వ సంవత్సరపు 6వచట్టం)లోని 53, 68, 69, 71, 81,82,85,92 అధికరణలు మరియు చట్టంలోని తొమ్మిది, పన్నెండు అధికరణలకు అనుగుణంగా ప్రతి రాష్ట్రానికి ఇంధన మౌలిక సదుపాయాలను విభజించడం జరుగుతుంది.

4. 02-6-2014 నుంచి అమల్లోకి వచ్చేలా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు రెండింటికీ వేర్వేరుగా టారిఫ్ ఆర్డర్లు జారీ చేయగలమా అన్న విషయాన్ని కమిషన్ కూలంకషంగా పరిశీలించింది. రెండు రాష్ట్రాలకూ విడి విడిగా ధరల ఉత్తర్వులు జారీ చేయడం వాంఛనీయం, ఆవశ్యకం అయినప్పటికీ ఈ కింది కారణాల వల్ల ప్రస్తుతం దీనిని అమలు చేయడం సాధ్యం కాదు. మొదటి కారణం, రెండు రాష్ట్రాలకు సరఫరా ఖర్చును నిర్ధారించాలంటే ముందుగా ఇప్పుడున్న విద్యుత్ మౌలిక సదుపాయాల వ్యవస్థ యాజమాన్యాన్ని ఖరారు చేయాలి. ఆ పని ఇంత వరకు జరగలేదు. రెండో కారణం పునర్వ్యవస్థీకరణ చట్టంలోని12వ షెడ్యూలులోని సి అధికరణలో పేర్కొన్న మార్గ దర్శకాల ప్రకారం టారిఫ్‌ను నిర్ధారించడం కష్టం.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన విద్యు దుత్పత్తి కేంద్రాల నుంచి ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను రెండు రాష్ట్రాలకు ఎలా పంచాలన్నది ఖరారు చేయాల్సి ఉంది. మూడో కారణం,సీపీడీసీఎల్ నుంచి ఎస్‌పీడీసీఎల్‌కు బదిలీకి ప్రతిపాదించిన అనంతపురం, కర్నూలు జిల్లాల్లో ఉన్న విద్యుత్ మౌలిక సదుపాయల వివరాలు, ఆస్తులు, అప్పుల(నమోదయిన, తాత్కాలిక) వివరాలను సంబంధిత డిస్కంలు ఖరారు చేయవలసి ఉంది.

5. ప్రస్తుతం ఖరారు చేసిన ఎస్ఎల్‌డీసీ వార్షిక రుసుము మరియు నిర్వహణ చార్జీలను పునర్వ్యవస్థీకరణ చట్టం 12వ షెడ్యూల్‌లోని 3వ నిబంధన కింద ఏర్పాటయ్యే రెండు రాష్ట్రాల విద్యుత్ నియంత్రణ కమిషన్లు ఆయా రాష్ట్రాల్లోని విద్యుత్ మౌలిక సదుపాయాల నేపథ్యంలో

సమీక్షించవలసి ఉంటుంది.

6. ప్రస్తుతమున్న అవిభాజ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఏర్పడే రెండు రాష్ట్రాలకు గుర్తింపు ఇవ్వడం కోసం ఆంధ్రప్రదేశ్‌లోని విద్యుత్ నియంత్రణ చట్టాలను ఇంకా సవరించడం జరగలేదు. 2003 నాటి విద్యుత్ నియంత్రణ చట్టం, విద్యుత్ నియంత్రణ కమిషన్‌లోని నిబంధలన మేరకు ఈ సవరణ న్యాయపరంగా జరగాలని కమిషన్ గుర్తించింది.

7. ఒకవేళ కమిషన్ కనుక 1.4.2014 తరువాతి కాలానికి వార్షిక ఎస్ఎల్‌డీసీ రుసుము మరియు నిర్వహణ చార్జీల ఖరారు ప్రక్రియను చేపట్టకపోతే, చార్జీల విధింపునకు ఎస్ఎల్‌డీసీకి న్యాయబద్ధమైన అధికారం లభించదు.అది ఎస్ఎల్‌డీసీ ఆర్థిక సౌష్టవంపై ప్రభావం చూపుతుంది.సంక్లిష్టమైన విద్యుత్ రంగంలో అవసరమైన కార్యకలాపాలు నిర్వహించడానికి కావలసిన చార్జీలను వసూలు చేయడంపై కూడా ఇది ప్రభావం చూపుతుంది.

8. అందువల్ల ఈ ఉత్తర్వు జారీ చేయాలని కమిషన్ నిర్ణయించడం జరిగింది. ప్రస్తుతం ఉన్న నిబంధనలకు అనుగుణంగా, 3వ నియంత్రణ వ్యవధి(2014-15 నుంచి2018-19 వరకు)కి వర్తించేలా జారీ చేసిన ఈ ఉత్తర్వు, భవిష్యత్తులో ఏర్పడే రెండు రాష్ట్రాల నియంత్రణ కమిషన్లు అవసరమని భావించిన పక్షంలో, జరిపే సమీక్షకు లోబడి ఉంటుంది.

## సాధారణం

9. 2003నాటి విద్యుత్ చట్టం(చట్టం)లోని 31వ అధికరణలోని1వ ఉప అధికరణ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఒక రాష్ట్ర లోడ్ డిస్పాచ్ సెంటర్(ఎస్ఎల్‌డీసీ)ను ఏర్పాటు చేయాలి.ఈ అధికరణలోని 2వ ఉపకరణ ప్రకారం ఏదైనా రాష్ట్ర చట్టం పరిధిలోని లేదా రాష్ట్ర చట్టం ఏర్పాటు చేసిన ప్రభుత్వ కంపెనీ, లేదా అథారిటీ లేదా కార్పొరేషన్ ఈ ఎస్ఎల్‌డీసీని నిర్వహించాలని, రాష్ట్ర ప్రభుత్వం అటువంటి కంపెనీ లేదా అథారిటీ లేదా కార్పొరేషన్‌ను ప్రకటించేవరకు సదరు ఎస్-ఎల్‌డీసీని రాష్ట్ర విద్యుత్ ప్రసార సంస్థ(ఎస్‌టీయూ) నిర్వహించాలని ఈ చట్టపు 31వ అధికరణలోని 2వ ఉప అధికరణ నిర్దేశిస్తోంది.అయితే,అలాంటి కంపెనీ లేదా అథారిటీ లేదా కార్పొరేషన్ ఏర్పాటును పెండింగులో పెడుతూ, ప్రస్తుతం ఉన్న ఎస్ఎల్‌డీసీయే ఎస్ఎల్‌డీసీగా కొనసాగాలని, ఎస్‌టీయూ అయిన ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్(ఏపీట్రాన్స్‌కో లేదా దరఖాస్తుదారు) ఆ ఎస్ఎల్‌డీసీని నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం(జీవోఏపీ) 17.01.2004న జారీ చేసిన జీవోఎంఎస్ నం.8లో పేర్కొంది.

10. రాష్ట్ర కమిషన్ నిర్దేశించిన విధంగా రాష్ట్రంలో విద్యుత్ ప్రసార కార్యకలాపాలు నిర్వహిస్తున్న విద్యుత్ ఉత్పాదక కంపెనీలు, లైసెన్సుదారుల నుంచి అటువంటి రుసుము మరియు చార్జీలు వసూలు చేయడానికి 32వ అధికరణలోని 3వ ఉప అధికరణ వెసులుబాటు కల్పిస్తుంది.

11. 2003నాటి విద్యుత్ చట్టంలోని 32(3),181(2)(జి) అధికరణ కింద లభించిన అధికారాలు మరియు దీనికి సంబంధించి చట్టంలో ఉన్న ఇతర అధికారాలను ఉపయోగించుకుని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ కమిషన్ (ఏపీఈఆర్‌సీ లేదా కమిషన్) 2009-10

నుంచి2013–14 వరకు అన్ని కేటగిరీల విద్యుత్ వినియోగదారుల నుంచి రుసుము మరియు చార్జీలను వసూలు చేయడం కోసం 27.07.2006న ఏపీఈఆర్‌సీ (రాష్ట్ర లోడ్ డిస్పాచ్ సెంటర్ ద్వారా ఫీజులు & చార్జీల విధింపు, వసూలు) నిబంధన, 2006ను ప్రకటించడం జరిగింది.

## ఏఆర్ఆర్/ఎఫ్‌పీటీల దాఖలు

12. ఎస్ఎల్‌డీసీ నిర్వహణదారు అయిన ఏపీట్రాన్స్‌కో(ఇకనుంచి దరఖాస్తుదారు అని పేర్కొన బడుతుంది) 2003నాటి విద్యుత్ చట్టంలోని 32(3)అధికరణ కింద తాను నిర్వహించే ఎస్ఎల్‌డీసీ కార్యకలాపాలకు సంబంధించి 3వ నియంత్రణ వ్యవధి (2014–15 ఆర్థిక సంవ త్సరం నుంచి 2018–19 ఆర్థిక సంవత్సరం వరకు)కి సంబంధించిన వార్షిక రుసుము మరియు నిర్వహణ చార్జీల ప్రతిపాదనలను ఆమోదం కోసం 30.11.2013న కమిషన్‌కు సమర్పించింది.

## దరఖాస్తు పరిశీలన

13. 3వ నియంత్రణ వ్యవధికి సంబంధించిన వార్షిక ఫీజులు మరియు నిర్వహణ చార్జీల ఖరారు కోసం దరఖాస్తుదారు సమర్పించిన ప్రతిపాదనలను పరిశీలించడం జరిగింది.ఆ ప్రతిపాదనలు 1999నాటి ఏపీఈఆర్‌సీ(వ్యాపార నిర్వహణ) నిబంధనలోని 2వ నిబంధనకు అనుగుణంగా ఉన్నాయని గుర్తించడం జరిగింది. దాంతో కమిషన్ ఆ దరఖాస్తును స్వీకరించింది.దానిని ఒరిజినల్ పిటిషన్(ఓపీ)నం.61/2013తో నమోదు చేయడం జరిగింది.

## అభ్యంతరాలు/సూచనలను ఆహ్వానిస్తూ ప్రకటన

14. కమిషన్ ఆదేశాల ప్రకారం దరఖాస్తుదారు 04.12.2013న రెండు ఆంగ్ల మరియు రెండు తెలుగు దినపత్రికల్లో అనుబంధం బి1 మరియు బి2లలో చూపిన విధంగా బహిరంగ ప్రకటన ఇవ్వడం జరిగింది. 3వ నియంత్రణ వ్యవధి(2014–15 నుంచి2018–19 ఆర్థిక సంవత్సరం వరకు)కి వార్షిక ఎస్ఎల్‌డీసీ రుసుములు మరియు నిర్వహణ చార్జీల ప్రతిపాదనలను కమిషన్‌కు సమర్పించడం జరిగిందని, ఆసక్తిగల వారు పరిశీలించడం/చూడటం/కొనుగోలు చేయడం కోసం ఆ ప్రతిపాదనల నకళ్లు తమ ప్రధా న కార్యాలయంలోని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(ప్లానింగ్, ఆర్ఏసీ మరియు సంస్కరణలు) కార్యాలయంలోను, ప్రతి జిల్లాలో ఉన్న తమ జోనల్, సర్కిల్ డివిజనల్ కార్యాలయాల్లోనూ అందుబాటులో ఉంటాయని దరఖాస్తుదారు ఆ బహిరంగ ప్రకటనలో సాధారణ ప్రజానీకానికి తెలియపరచడం జరిగింది.ఈ ప్రతిపాదనలను దరఖాస్తుదారు మరియు కమిషన్ వెబ్‌సైట్‌లలో కూడా పెట్టడం జరిగింది. ఆసక్తిగల వ్యక్తులు,వాటాదారులు సదరు ప్రతిపాదనలను పరిశీలించి వాటిపై వారి అభ్యంతరాలు/సూచనలను 03.01.2014లోగా కమిషన్‌కు సమర్పించాలని కోరడం జరిగింది.ఈ ప్రతిపాదనలపై కమిషన్ 21.01.2014న ఉదయం పదిన్నరకు బహిరంగ విచారణ నిర్వహిస్తుందన్న విషయాన్నికూడా వారికి తెలియజేయడం జరిగింది.

## బహిరంగ ప్రకటనను స్పందన

15. బహిరంగ ప్రకటనకు స్పందించి 8 మంది వ్యక్తులు/ ఉత్పాదకులు/సంస్థలు వారివారి అభ్యంతరాలు/సూచనలను గడువులోగా అంటే 03.01.2014లోగా కమిషన్ కార్యదర్శికి సమర్పించారు.

16. గడువు వరకు అంటే 03.01.2014 వరకు వేచి ఉండకుండా ఎప్పటికప్పుడు అభ్యంతరాలు అందిన వెంటనే వారికి సమాధానాలు ఇవ్వాలని, ఆ సమాధానాలను దరఖాస్తుదారు అధికారిక వెబ్సైట్లో పెట్టాలని కమిషన్ 03.12.2013న దరఖాస్తుదారును ఆదేశించింది.

## బహిరంగ విచారణ వేదిక

17. హైదరాబాద్ లకడీకపూల్లోని రెడ్హిల్స్ ప్రాంతంలోగల ఫ్యాప్సీమార్గ్లో ఉన్న ఫ్యాప్సీ ఆడిటోరియంలో బహిరంగ విచారణ జరుగుతుందని 10.01.2014న దరఖాస్తుదారుకు తెలియ పరచడం జరిగింది. అలాగే, పత్రికా ప్రకటన ద్వారా, కమిషన్ వెబ్సైట్ ద్వారా కూడా ప్రచారం చేయడం జరిగింది.

## బహిరంగ విచారణ

18. ముందుగానే నిర్ణయించిన చోట కమిషన్ 21.01.2014న బహిరంగ విచారణ నిర్వహించింది. విచారణకు ప్రారంభంలో, దరఖాస్తుదారు తాము కమిషన్కు సమర్పించిన ప్రతిపాదనల గురించి క్లుప్తంగా వివరించారు. తర్వాత వ్యక్తిగతంగా అభ్యంతరాలు తెలియజేయడానికి వచ్చిన వారందరి వాదనలను కమిషన్ వినడం జరిగింది. ముందుగా నమోదు చేసుకున్న అభ్యంతరకారులతో పాటు అప్పటికప్పుడు బహిరంగ విచారణకు హాజరైన వ్యక్తులు/సంస్థల వాదనలను కూడా వినడం, వాటిని నమోదు చేయడం జరిగింది. బహిరంగ విచారణ ముగించడానికి ముందు కమిషన్ ఆదేశాల మేరకు దరఖాస్తుదారు విచారణలో అభ్యంతరకారులు ప్రస్తావించిన అంశాలకు సమాధానం చెప్పడం జరిగింది.

19. కమిషన్ విధించిన గడువులోగా అభ్యంతరాలను లిఖితపూర్వకంగా సమర్పించిన నమోదైన అభ్యంతరకారుల జాబితా మరియు 21.01.2014న జరిగిన బహిరంగ విచారణకు హాజరై ఏపీట్రాన్స్కో ప్రతిపాదనలపై తమ అభ్యంతరాలు/ సూచనలు/ వ్యాఖ్యలు సమర్పించిన వారి పేర్ల పూర్తి జాబితాను అనుబంధం–బి3లో ఇవ్వడం జరిగింది.

## రాష్ట్ర సలహా సంఘం సమావేశం

20. రాష్ట్ర సలహా సంఘం(ఎస్ఏసీ)16.01.2014న సమావేశమై 3వ నియంత్రణ వ్యవధికి సంబంధించి ఎస్ఎల్డీసీ వార్షిక ఫీజు మరియు నిర్వహణ చార్జీల ప్రతిపాదనాంశాలను చర్చించింది. ఈ ఉత్తర్వును ఖరారు చేసే సమయంలో కమిషన్ సలహా సంఘం సభ్యులు చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకుంది.

# అధ్యాయం-2

## ఎస్ఎల్‌డీసీ-1వ నియంత్రణ వ్యవధి(2006-07 నుంచి2008-09 ఆర్థిక సంవత్సరం వరకు)కి సంబంధించిన వ్యయ సర్దుబాటు నివేదిక

21. ఎస్ఎల్‌డీసీ కార్యకలాపాలకు సంబంధించిన ప్రతిపాదనలు దాఖలు చేసే విధానాన్ని సూచించే నియమావళి ఏదీ లేనందున 2003నాటి విద్యుత్ చట్టంలోని నిబంధనల మేరకు విద్యుత్ ప్రసార కార్యకలాపాల్లో భాగంగా ఏపీట్రాన్స్‌కో 2006-07 ఆర్థిక సంవత్సరానికిగాను ఎస్-ఎల్‌డీసీ కార్యకలాపాలకోసం ఏఆర్ఆర్‌ను సమర్పించడం జరిగింది. ఏపీట్రాన్స్‌కో సమర్పించిన ప్రతిపాదనల ఆధారంగా కమిషన్ 2006, మార్చి23వ తేదీన ధరల ఉత్తర్వును జారీ చేసింది. ఏపీఈఆర్‌సీ యొక్క 2006నాటి ఒకటవ నిబంధనను(నెం. 1ఆఫ్ 2006) 2006జూలై 27న ప్రకటించడం జరిగింది. ఈ 2006నాటి 1వ నిబంధన(స్టేట్ లోడ్ డిస్పాచ్ సెంటర్ ద్వారా వార్షిక ఫీజు మరియు నిర్వహణ చార్జీల విధింపు,వసూలు)లో పేర్కొన్న నియమాల ఆధారంగా ఏపీట్రాన్స్‌కో 2007-08 మరియు2008-09 ఆర్థిక సంవత్సరాలకు ఎస్ఎల్‌డీసీ కార్యకలాపాల కోసం ప్రతిపాదనలు దాఖలు చేయడం జరిగింది. 2007,మార్చి7వ తేదీన కమిషన్ టారిఫ్ ఉత్తర్వును జారీ చేసింది. 2006-07,2007-08,2008-09 ఆర్థిక సంవత్సరాలకు ఎస్ఎల్‌డీసీ కార్యకలాపాల కోసం జారీ చేసిన ధరల ఉత్తర్వు ప్రకారం సంవత్సరం వారీగా వార్షిక ఆదాయ అవసరాల మొత్తం (ఏఆర్ఆర్), ఆమోదించబడిన టారిఫ్ చార్జీల వివరాలు ఈ దిగువ పట్టికలో సూచించడం జరిగింది.

**పట్టిక నెం. 2. 1:** 1వ నియంత్రణ వ్యవధి కోసం ఏపీఈఆర్‌సీ ఆమోదించిన వార్షిక ఫీజు మరియు నిర్వహణ చార్జీలు(రూ. కోట్లలో)

| క్రమ సంఖ్య | ఆర్థిక సంవత్సరం | నిర్వహణ చార్జీలు | వార్షిక రుసుము | మొత్తం చార్జీలు |
|---|---|---|---|---|
| 1. | 2006-07 | 26.85 | -- | 26.85 |
| 2. | 2007-08 | 23.62 | 4.11 | 27.73 |
| 3. | 2008-09 | 24.92 | 5.69 | 30.61 |

22. 2006నాటి 1వ నిబంధన ప్రకారం ఎస్ఎల్‌డీసీ కార్యకలాపాల పెట్టుబడి వ్యయం మరియు నిర్వహణ చార్జీల కింద వసూలయిన మొత్తానికి, ఒక ఏడాదికి నిర్ధారించిన ఫీజు మరియు చార్జీల మొత్తానికి మధ్య ఏదైనా తేడా ఉన్నట్టయితే ఆ తేడాను తదుపరి నియంత్రణ వ్యవధిలో సర్దుబాటు చేయాలి. ఎస్ఎల్‌డీసీ చార్జిల విషయంలో వార్షిక చార్జీలు మరియు నిర్వహణ చార్జీలకు వ్యయ సర్దుబాటుని వర్తింపచేయాలి.

23. కమిషన్ ఆమోదించిన టారిఫ్ ఉత్తర్వులోని చార్జీల వసూళ్లలో తేడాను నిర్ధారించడం కోసం అంతకు ముందు బహుళ వార్షిక (ఎం.వై.టి) ఉత్తర్వుల్లో కమిషన్ ఆమోదించిన చార్జీలను ఆడిట్ చేయబడిన వార్షిక జమాఖర్చులతో పోల్చి చూడాలి. దీనివల్ల ఆమోదించబడిన ఖర్చులు మరియు

రాబడిలోని హెచ్చుతగ్గులు ఈ దిగువ పట్టికలో పేర్కొన్న వివరాల మేరకు నిర్ధారించడం జరిగింది.

**పట్టిక నం.2.2:** 1వ నియంత్రణ కాలపు సంవత్సరాల్లో వాస్తవ వ్యయంమరియు ఆదాయం (రూ.కోట్లలో)

24. ఈ వాస్తవ అంచనాల ప్రక్రియను చేపట్టే సమయంలో కమిషన్ తన మునుపటి ఎంవైటీ

| క్రమ సంఖ్య | ఆర్థిక సంవత్సరం | నిర్వహణ చార్జీలు | వార్షిక ఫీజు | మొత్తం వ్యయం | మొత్తం రాబడి |
|---|---|---|---|---|---|
| 1. | 2006-07 | 27.89 | -- | 27.89 | 26.70 |
| 2. | 2007-08 | 24.78 | 3.63 | 28.41 | 27.50 |
| 3. | 2008-09 | 26.28 | 0.66 | 26.94 | 31.24 |

ఉత్తర్వుకు సంబంధించి అంశాల వారీ వ్యయాలను తనిఖీ చేయడం జరిగింది.వాస్తవ ఆదాయ, వ్యయాల వివరాలు ఇలా ఉన్నాయి.

**పట్టిక నం. 2.3**: 1వ నియంత్రణ కాలానికి ఏపీఈఆర్‌సీ ఖరారు చేసిన ఆదాయ వ్యయాల సర్దుబాటు (రూ.కోట్లలో)

| ఆర్థిక సంవత్సరం | వాస్తవంగా వసూలు చేయాల్సిన చార్జీలు | టారిఫ్ ఆర్డర్ ప్రకారం ఆమోదం పొందిన చార్జీలు | తేడా (లోటు) | తేడా (మిగలు) | ఆమోదించిన రాబడి | వాస్తవ ఆదాయం | తేడా (లోటు) | తేడా (మిగులు) | మొత్తం తేడా |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 2006-07 | 27.89 | 26.85 | -1.04 | -- | 26.85 | 26.70 | -0.15 | -- | -1.19 |
| 2007-08 | 28.41 | 27.73 | -0.68 | -- | 27.73 | 27.50 | -0.23 | -- | -0.91 |
| 2008-09 | 26.94 | 30.61 | -- | 3.67 | 30.61 | 31.23 | -- | 0.62 | 4.29 |
| | | | -1.72 | 3.67 | | | -0.38 | 0.62 | 2.19 |

25. పై పట్టికను చూస్తే ఎస్ఎల్‌డీసీకి ధరల ఉత్తర్వులో ఆమోదించిన మొత్తం కంటే రూ.2.19కోట్లు అదనంగా సమకూరింది. ఉత్తర్వులోని 29వ పేరాలో పేర్కొన్న విధంగా ఈ 2కోట్ల 19లక్షల రూపాయల్లో రూ.1.58కోట్లను 2వ నియంత్రణ వ్యవధి (2009-10నుంచి2013-14 ఆర్థిక సంవత్సరం వరకు)లోని 2009-10ఆర్థిక సంవత్సరపు నిర్వహణ వ్యయంలో సర్దుబాటు చేయడం జరిగింది. 2014-15 ఆర్థిక సంవత్సరపు వార్షిక ఆదాయ అవసరాల అధారంగా అన్ని పంపిణీ సంస్థలకు వారి వారి వాటాను కేటాయించడానికి వీలుగా 3వ నియంత్రణ వ్యవధి మొదటి సంవత్సరం(2014-15 ఆర్థిక సంవత్సరం) ఏఆర్ఆర్ నుంచి 2006-07 నుంచి 2007-08 ఆర్థిక సంవత్సరం పూర్తి చెల్లింపుల కోసం మిగిలిన మొత్తాన్ని అంటే రూ.0.61కోట్లను అట్టిపెట్టాలని ప్రతిపాదించడం జరిగింది.

26. 3వ నియంత్రణ వ్యవధిలో ఎస్ఎల్‌డీసీ వ్యాపారం కోసం దాఖలు చేసిన ప్రతిపాదనల్లో ఏపీ ట్రాన్స్‌లో 2వ నియంత్రణ వ్యవధిలో రూ.0.68కోట్లు మిగులు ఉన్నట్టు పేర్కొనడం, ఈ మొత్తాన్ని

2014-15 ఆర్థిక సంవత్సరానికి అట్టేపెట్టడం జరిగింది. అయితే,ఏదేనా సంవత్సరంలో ఖరారు చేసిన పెట్టుబడి వ్యయం మరియు నిర్వహణ చార్జీల వసూలుకు ఎస్ఎల్డీసీ వినియోగ వ్యయానికి మధ్య ఉన్న తేడా మొత్తాన్ని తదుపరి నియంత్రణ వ్యవధికి సర్దుబాటు చేయాలని ఏపీఈఆర్సీ 2006 నాటి1వ నిబంధనలోని 4.7ఉప నిబంధన నిర్దేశిస్తోంది. ఒక వేళ ఆ తేడా గణనీయంగా ఉందని భావించిన కమిషన్ సదరు మొత్తాన్ని తదుపరి నియంత్రణ వ్యవధిలో సర్దుబాటు చేయడానికి సమ్మతించని పక్షంలో దాన్ని ముందు నియంత్రణ వ్యవధిలో సర్దుబాటు చేయాలని ఆ నిబంధన పేర్కొనడం జరిగింది. ఈ మిగులు మొత్తం రూ. 0.68 కోట్లను 2వ నియంత్రణ వ్యవధిలో సర్దుబాటు చేయాలని ఏపీ ట్రాన్స్కో చేసిన ప్రతిపాదనను ఆమోదించాలని, ఆ మేరకు 2014-15 ఆర్థిక సంవత్సరానికి నిర్వహణ వ్యయాన్ని తగ్గించాలని కమిషన్ నిర్ణయించడం జరిగింది.

# అధ్యాయం-3

## 3వ నియంత్రణ వ్యవధికి (బహుళ వార్షిక వ్యయ అవసరాలు (ఎంవైటీ) సమర్పణలు) 2014-15 నుంచి 2018-19 ఆర్థిక సంవత్సరం వరకు

**సాధారణం**

27. 3వ నియంత్రణ వ్యవధిలో అంటే 2014–15 నుంచి 2018–19 ఆర్థిక సంవత్సరం వరకు ఎస్ఎల్‌డీసీ సేవలను వినియోగించుకునే వారి నుంచి పెట్టుబడి వ్యయం మరియు నిర్వహణ ఖర్చులను రాబట్టుకోవడానికి ఏపీట్రాన్స్‌కో ఎస్ఎల్‌డీసీ వార్షిక ఫీజు మరియు నెలవారీ నిర్వహణ ఖర్చుల ప్రతిపాదనలను–బహుళ వార్షిక ధరల (ఎంవైటీ) దాఖలు చేయడం జరిగింది. వినియోగదారుల ఉత్పత్తి సామర్థ్యం ఆధారంగా ఎస్ఎల్‌డీసీ సేవలను ఉపయోగించుకునే వారిపై ప్రతిపాదిత వార్షిక ఫీజు మరియు నిర్వహణ చార్జీలను విధించడం జరుగుతుంది. 3వ నియంత్రణ వ్యవధిలో ప్రతి సంవత్సరానికి సంబంధించి ఎస్ఎల్‌డీసీ సేవలను ఉపయోగించుకునే వినియోగదారుల ఉత్పత్తి సామర్థ్యం, మూలధన వ్యయం, నిర్వహణ ఖర్చు, వార్షిక ఫీజుల మరియు నిర్వహణ చార్జీల వివరాలను దాఖలు చేయడం జరిగింది. ఎస్ఎల్‌డీసీ సేవలకు వార్షిక ఫీజు మరియు నిర్వహణ చార్జీల ఖరారు కోసం కమిషన్ జారీ చేసిన2006నాటి 1వ నిబంధనకు అనుగుణగా ఈప్రతిపాదనలు ఉన్నాయి.

## ఉత్పత్తి సామర్థ్యం

తమకు కావలసిన ప్రాంతాలకు విద్యుత్‌ను సరఫరా చేయడం కోసం ఎస్ఎల్‌డీసీ సేవలను వినియోగించుకునే నాలుగు విద్యుత్ పంపిణీ సంస్థలు మరియు ఇతర సంస్థల ఉత్పాదక సామర్థ్యాల ఆధారంగా ఏపీ ట్రాన్స్‌కో మొత్తం ఉత్పత్తి సామర్థ్యాన్ని(మెగావాట్లలో)అంచనా వేయడం జరిగింది. ఈ విధంగా అంచనా వేసిన ఉత్పత్తి సామర్థ్యం ఆధారంగా ప్రతిపాదిత వార్షిక రుసుము మరియు నిర్వహణ చార్జీలను విధించడం జరిగింది. 3వ నియంత్రణ వ్యవధిలో ఏడాది వారీ ఉత్పత్తి సామర్థ్యాన్ని పేర్కొంటూ, నియంత్రణ వ్యవధి చివరి సంవత్సరంలో ఉత్పత్తి సామర్థ్యం 27782 మెగావాట్లకు చేరుతుందని ఏపీట్రాన్స్‌కో చూపించడం జరిగింది. ఏపీట్రాన్స్‌కో దాఖలు చేసిన ఉత్పత్తి సామర్థ్యం వివరాలు(మెగావాట్లలో)ఇలా ఉన్నాయి.

**పట్టిక నెం.3.1:** అంచనావేయబడిన ఉత్పాదక సామర్థ్యాలు(మెగావాట్లలో)

| క్రమ | విద్యుత్ కేంద్రం | 2014-15 | 2015-16 | 2016-17 | 2017-18 | 2018-19 |
|---|---|---|---|---|---|---|
| I | ఏపీ జెన్‌కో... | 11330 | 11449 | 11449 | 12050 | 12790 |
| a) | థర్మల్ | 7252 | 7252 | 7252 | 7853 | 8593 |
| b) | హైడల్ | 4078 | 4197 | 4197 | 4197 | 4197 |
| II | కేంద్ర ఉత్పాదక కేంద్రాలు | 3669 | 3669 | 4372 | 4477 | 4477 |
| III | సంయుక్త రంగం | 57 | 57 | 57 | 57 | 57 |
| IV | ఐపీపీలు | 2426 | 2426 | 2426 | 2426 | 2426 |
| V | ఇతరులు (ఎన్‌సీఈ, ఎంపీపీలు పవన, మినీ, హైడల్ మొదలైనవి) | 3606 | 5859 | 6576 | 6993 | 7360 |
| VI | ఓపెన్ యాక్సెస్ ఉత్పాదకాలు | 672 | 672 | 672 | 672 | 672 |
| | మొత్తం | **21760** | **24132** | **25552** | **26675** | **27782** |

## మూలధన పెట్టుబడులు (క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్స్)

29. ఎస్ఎల్‌డీసీ వ్యాపారం దరఖాస్తుదారు దాఖలు చేసిన మూలధన పెట్టుబడి ఇలా ఉంది:2013-14 ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో స్థిరాస్తుల(పెట్టుబడులు) మొత్తం(ఓపెనింగ్ బ్యాలెన్స్) రూ.18.33కోట్లుగా చూపించడం జరిగింది. 2013-14 ఆర్థిక సంవత్సరంలో దీనికి రూ.15.87కోట్లు కలపబడుతుంది.3వ నియంత్రణ వ్యవధిలో దరఖాస్తుదారు ప్రతిపాదించిన సంవత్సరం వారీ మూలధన పెట్టుబడుల మొత్తం రూ.88.94కోట్లు. వీటి వివరాలు 5వ పట్టికలో ఇవ్వబడ్డాయి.3వ నియంత్రణ వ్యవధిలో మరియు2013-14ఆర్థిక సంవత్సరం చివరినాటికి ఉన్న ఆస్తులపైన పెట్టుబడులు ప్రతిపాదించేటప్పుడు దరఖాస్తుదారు 2006నాటి 1వ నిబంధన ప్రకారం పెట్టుబడులను వడ్డీతో సహా రాబట్టుకోవడానికి వీలుగా మూలధన వ్యయాన్ని సంవత్సరం వారీగా రూ./మెగావాట్ల ఆధారంగా రూపొందించడం జరిగింది.

పట్టిక నెం.3.2– మూలధన పెట్టుబడి (రూ.కోట్లలో)

| విభాగం పేరు | 2014-15 | 2015-16 | 2016-17 | 2017-18 | 2018-19 | మొత్తం |
|---|---|---|---|---|---|---|
| గ్రిడ్ ఆపరేషన్ | 0.89 | 0.77 | 0.73 | 0.78 | 0.69 | 3.86 |
| కమర్షియల్ / ఈబీసీ | 0.16 | 0.23 | 0.12 | 0.13 | 0.15 | 0.79 |
| టెలికాం | 40.97 | 14.29 | 14.18 | 12.89 | 0.00 | 82.33 |
| పవర్ సిస్టమ్స్ | 0.01 | 0.34 | 0.21 | 1.34 | 0.05 | 1.95 |
| మొత్తం | 42.04 | 15.63 | 15.24 | 15.15 | 0.88 | 88.94 |

## మూలధన వ్యయం

30. గడిచిన కాలంలోని పెట్టుబడులపై వసూలు కాని వార్షిక మూలధన వ్యయాలను,3వ నియంత్రణ వ్యవధిలో ప్రతి ఏడాది పెట్టే ప్రతిపాదిత పెట్టుబడులపై ఖర్చులను కలిపితే 3వ నియంత్రణ వ్యవధిలో ప్రతి ఏడాది పెట్టే ఎస్ఎల్‌డీసీ మూలధన వ్యయం వస్తుంది. అంటే, ఇంతకు ముందటి పెట్టుబడులపై ఇంకా వసూలు కాని వార్షిక మూలధన వ్యయాన్ని 2014–15ఆర్థిక సంవత్సరంలో ప్రతిపాదిత పెట్టుబడిపై మూలధన వ్యయాన్ని కలిపితే 2014–15 ఆర్థిక సంవత్సరపు మూలధన వ్యయంతో సమానం అవుతుంది.2006నాటి 1వ నిబంధనలో నిర్దేశించిన సూత్రాల ద్వారా వార్షిక మూలధన వ్యయాన్ని (ఎమోర్టైజ్డ్ పెట్టుబడులు) లెక్కించడం జరిగింది. దీన్ని లెక్కించేటప్పుడు రెండు కీలక ప్రమాణాలను ఎ) పెట్టుబడిని రాబట్టుకునే వ్యవధి(10సంవత్సరాలు),బి) తీసుకున్న మూలధనంపై వాస్తవ వడ్డీరేటు లేదా బ్యాంకు వడ్డీ రేటులో 150శాతం ఈ రెండింటిలో ఏది తక్కువయితే అది పాటించడం జరిగింది.

31. 3వ నియంత్రణ వ్యవధిలో ప్రతిపాదించబడిన పెట్టుబడులపైన,2వ నియంత్రణ వ్యవధిలో మిగిలిన పెట్టుబడులపైన మూలధన వ్యయంగా రూ.91.79కోట్లు వసూలు చేయాలని దరఖాస్తుదారు ప్రతిపాదించడం జరిగింది.3వ నియంత్రణ వ్యవధిలో ప్రతి ఏడాదికి మూలధన వ్యయాన్ని ఈ పద్ధతిలో లెక్కించి ప్రతిపాదనల్లో ఇవ్వడం జరిగింది.ఈ పెట్టుబడులకు సంబంధించిన మూలధన వ్యయం, ముమ్ముందు పెట్టబోయే పెట్టుబడుల వివరాలు ఈ దిగువ పట్టికలో ఇవ్వబడినవి.

**పట్టిక నెం.3.3**: 3వ నియంత్రణ కాలానికి మూలధన వ్యయం (రూ.కోట్లలో)

| క్రమ | కొలమానం | 2014-15 | 2015-16 | 2016-17 | 2017-18 | 2018-19 | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| 1. | కొత్త పెట్టుబడులపై మూలధన వ్యయం | 7.44 | 2.73 | 2.66 | 2.64 | 0.16 | 15.63 |
| 2. | అవశేష పెట్టుబడులపై మూలధన వ్యయం | 6.05 | 13.49 | 16.22 | 18.88 | 21.52 | 76.16 |
| | మొత్తం | 13.49 | 16.22 | 18.88 | 21.52 | 21.68 | 91.79 |

## నిర్వహణ వ్యయం

32. ఎస్ఎల్డీసీ నిర్వహణ వ్యయంలో మూడు ప్రధాన ఖర్చులు ఉంటాయి. అవి ఎ) సిబ్బందికోసం చేసే ఖర్చు, బి) పరిపాలన మరియు సాధారణ(ఏఅండ్జి) ఖర్చులు,సి) మరమ్మతులు మరియు నిర్వహణ(ఆర్ అండ్ఎం) ఖర్చులు. స్వభావరీత్యా మళ్లీ మళ్లీ వచ్చేఈ ఖర్చులన్నీ ఎస్ఎల్డీసీ యొక్క నిర్వహణకు సంబంధించినవి. 3వ నియంత్రణ వ్యవధిలో ప్రతి సంవత్సరానికి ఈ ఖర్చులను ఏపీట్రాన్స్కో అంచనావేయడం జరిగింది. సిబ్బంది ఖర్చు మరియు ఏఅండ్జీ ఖర్చులను సీఏజీఆర్ విధానంలో ,ఆర్అండ్ ఎం ఖర్చును వార్షిక నిర్వహణ అవసరాల ఆధారంగా లెక్కించి ఏపీట్రాన్స్కోఈ అంచనాలను రూపొందించడం జరిగింది. నెలవారీ నిర్వహణ చార్జీలను విధించడం ద్వారా ప్రతి ఏడాది నిర్వహణ వ్యయాన్ని పూర్తిగా వసూలు చేయాలని 2006నాటి 1వ నిబంధన స్పష్టం చేస్తోంది.

33. సంవత్సరం వారీ వివరాలు ఇస్తూనే ఏపీట్రాన్స్కో 3వ నియంత్రణ వ్యవధిలోని ఐదేళ్లకు నిర్వహణ వ్యయాన్ని రూ. 541.44కోట్లుగా అంచనా వేసింది. ఎస్ఎల్డీసీకి సంబంధించిన మొత్తం ఖర్చుల్లో నిర్వహణ వ్యయమే పెద్ద ఖర్చు. ఈ నిర్వహణ వ్యయంలో సింహభాగం సిబ్బందికయ్యే ఖర్చు. 3వ నియంత్రణ వ్యవధిలోని ఐదేళ్లకు దరఖాస్తుదారు ప్రతిపాదించిన మొత్తం నిర్వహణ వ్యయంలో సిబ్బందికయ్యే ఖర్చు రూ. 467.60కోట్లు,ఏఅండ్జి ఖర్చు రూ. 45.26కోట్లు, ఆర్అండ్ ఎం ఖర్చురూ. 29.26కోట్లు ఉన్నాయి. సిబ్బంది, ఏఅండ్జి, ఆర్ అండ్ ఎం ఖర్చుల వివరాలు దిగువ పట్టికలో ఇవ్వడం జరిగింది.

**పట్టిక నెం. 3.4:** నిర్వహణ వ్యయాలు(ఆపరేటింగ్& మెయింటెనెన్స్)(రూ. కోట్లలో)

| క్రసం | పరిపాలన& సాధారణ వ్యయాలు | 2014-15 | 2015-16 | 2016-17 | 2017-18 | 2018-19 | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| 1. | సిబ్బంది వ్యయం | 58.81 | 72.55 | 89.52 | 110.45 | 136.27 | 467.60 |
| 2. | పరిపాలన& సాధారణ వ్యయాలు | 6.37 | 7.49 | 8.82 | 10.37 | 12.21 | 45.26 |
| 3. | మరమ్మతు & నిర్వహణ వ్యయం | 8.17 | 4.71 | 5.39 | 5.62 | 5.37 | 29.26 |
| 4. | ఇతర ఖర్చులు | - | - | - | - | - | - |
| 5. | రెండవ నియంత్రణ కాలంలో మిగులు | (-)0.68 | - | - | - | - | (-)0.68 |
| | మొత్తం నిర్వహణ వ్యయాలు | 72.67 | 84.75 | 103.73 | 126.44 | 153.85 | 541.44 |

## రుసుము మరియు చార్జీ

34. మూలధన వ్యయాన్ని రాబట్టుకోవడం కోసం ఏపీట్రాన్స్‌కో ఉత్పత్తి సామర్థ్యం అంచనా ఆధారంగా 3వ నియంత్రణ వ్యవధిలో ప్రతి సంవత్సరానికి వార్షిక ఫీజు(రూ./ఎండబ్ల్యూ/ఏడాది) ఎంత విధించాలో ప్రతిపాదించింది. అలాగే, నిర్వహణ వ్యయాన్ని రాబట్టుకోవడానికి ఏపీట్రాన్స్‌కో ఉత్పాదక సామర్థ్యం అంచనా అధారంగా నెలవారీ నిర్వహణ చార్జీలను(రూ/ఎండబ్ల్యూ/నెల) ఎంత వసూలు చేయాలో ప్రతిపాదించడం జరిగింది. ఎస్ఎల్డీసీ సేవలను ఉపయోగించుకునే వారిపై వార్షిక రుసుము మరియు నిర్వహణ చార్జీలను విధించడం ద్వారా ఏపీట్రాన్స్‌కో ఎస్-ఎల్డీసీ యొక్క అంచనా వేసిన వార్షిక వ్యయం మొత్తాన్ని రాబట్టుకుంటుంది. ఏపీట్రాన్స్‌కో ప్రతిపాదించిన వార్షిక ఫీజు మరియు నిర్వహణ చార్జీల వివరాలు దిగువ పట్టికలో ఇవ్వబడ్డాయి.

**పట్టిక నెం. 3. 5:** వార్షిక రుసుము మరియు నిర్వహణ చార్జీలు

| క్రమ | | 2014-15 | 2015-16 | 2016-17 | 2017-18 | 2018-19 |
|---|---|---|---|---|---|---|
| 1. | **ఉత్పాదక సామర్థ్యం (మెగా వాట్లు)** | 21760 | 24132 | 25552 | 26675 | 27782 |
| 2. | **మూలధన వ్యయం (రూ. కోట్లలో)** | 13.49 | 16.22 | 18.88 | 21.52 | 21.68 |
| 3. | **నిర్వహణ ఖర్చులు (రూ. కోట్లలో)** | 72.67 | 84.75 | 103.73 | 126.44 | 153.85 |
| 4. | **వార్షిక రుసుము (రూ. / మెగావాట్లు/ సంవత్సరం** | 6199 | 6721 | 7389 | 8069 | 7804 |
| 5. | **నిర్వహణ ఖర్చులు (రూ./మెగావాట్లు/ నెల** | 2783 | 2927 | 3383 | 3950 | 4615 |

## ముగింపు

35. వార్షిక ఫీజు & నిర్వహణ చార్జీలను ఖరారు చేయడం కోసం జారీ చేయబడిన 2006నాటి 1వ నిబంధనకు అనుగుణంగా ఏపీట్రాన్స్‌కో ఎస్ఎల్డీసీ కార్యకలాపాల ప్రతిపాదనలను దాఖలు చేయడం జరిగింది. తాను సమర్పించిన ప్రతిపాదనలను పరిశీలించి 3వ నియంత్రణ వ్యవధిలో ప్రతి సంవత్స రానికి వార్షిక ఫీజు & నిర్వహణ చార్జీలను ఖరారు చేయాల్సిందిగా ఏపీ ట్రాన్స్‌కో విజ్ఞప్తి చేయడం జరిగింది.

36. ఏపీట్రాన్స్‌కో ప్రతిపాదనలను కమిషన్ కూలంకషంగా విశ్లేషించింది. 3వ నియంత్రణ వ్యవధిలోని ప్రతి సంవత్సరానికి ఖర్చులు మరియు సామర్థ్యాన్ని నిర్ణయించింది. వీటన్నిటి ఆధారంగా కమిషన్ 3వ నియంత్రణ వ్యవధిలోని(2014-15 నుంచి2018-19ఆర్థిక సంవత్సరాలు) ప్రతి సంవత్సరానికి వార్షిక ఫీజు మరియు నెలవారీ నిర్వహణ చార్జీలను ఖరారు చేయడం జరిగింది. దరఖాస్తుదారు ప్రతిపాదనలపై కమిషన్ విశ్లేషణలు ఐదవ అధ్యాయంలో వివరించడం జరిగింది. దానికి ముందు బహిరంగ విచారణలో ప్రస్తావించిన అంశాలపై విశ్లేషణను నాలుగవ అధ్యాయంలో ఇవ్వడం జరిగింది.

# అధ్యాయం-4

## ప్రజానీకం లేవనెత్తిన అంశాలు మరియు ఏపీట్రాన్స్‌కో వివరణలు

### విషయం: రాష్ట్ర విభజన

37. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన ప్రతిపాదన వచ్చే సార్వత్రిక ఎన్నికలకు ముందే అమల్లోకి వచ్చినట్టయితే 3వ నియంత్రణ వ్యవధికిగాను కమిషన్ నిర్ధారించిన టారిఫ్‌లను సవరించవలసి ఉంటుందని శ్రీ.ఎం. వేణుగోపాలరావు తదితరులు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఎస్‌ఎల్‌డీసీలు, విద్యుత్ ఉత్పత్తి,ప్రసార సామర్థ్యాలకు సంబంధించిన చట్టంలో చేసిన మార్పులకు అనుగుణంగా టారిఫ్ ప్రతిపాదనలు మొదలైనవాటిని మళ్లీ కొత్తగా సమర్పించాలని విద్యుత్ పంపిణీ సంస్థలను అడగాలని, తాజా ప్రతిపాదనలను బట్టి విద్యుత్ చార్జీలను సవరించాలని వారు సూచించారు. ఒకవేళ కమిషన్ టారిఫ్ ఉత్తర్వులు జారీ చేయడానికి ముందే రెండు రాష్ట్రాలు ఉనికిలోకి వస్తే సంబంధిత ఎస్‌ఎల్‌డీసీలను మళ్లీ కొత్తగా చార్జీల ప్రతిపాదనలు మొదలైనవాటిని సమర్పించాలని కమిషన్ కోరాలి. ఆరు నెలల గడువులోగా సదరు ప్రతిపాదనలపై బహిరంగ విచారణలు నిర్వహించి రెండు రాష్ట్రాలకు వేరువేరుగా ఉత్తర్వులు జారీ చేయాలని అభ్యంతరకారులు పేర్కొన్నారు.

**లైసెన్సుదారుల సమాధానం:** ఈ అంశం లైసెన్సుదారుల పరిధిలో లేదు.

**కమిషన్ అభిప్రాయం:** వేణుగోపాలరావు తదితరులు లేవనెత్తిన ఈ అంశాన్ని కమిషన్ ఈ ఉత్తర్వులోని 1వ అధ్యాయంలో ప్రస్తావించడం జరిగింది.

**విషయం:** వార్షిక జమాఖర్చుల ప్రచురణ

38. ఏపీట్రాన్స్‌కో ఒక్క2010-11ఆర్థిక సంవత్సరం మినహా మరే సంవత్సరంలోనూ తన వార్షిక జమాఖర్చులను ప్రజల పరిశీలన కోసం తన వెబ్‌సైట్‌లో పెట్టటం జరగలేదని శ్రీబదరీనాథ్, ఏపీ ఫెర్రోఅల్లాయిస్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్, శ్రీ ఎం.ఆర్.ప్రసాద్ తదితరులు తెలిపారు. వార్షిక జమాఖర్చులు అందుబాటులో లేకపోవడం వల్ల సదరు కంపెనీ పనితీరును పూర్తిగా అవగాహన చేసుకోవడం వినియోగదారులకు/ప్రజలకు సాధ్యం కాదని వారన్నారు. అంతేకాకుండా అన్ని సంవత్సరాల జమాఖర్చుల వివరాలు లేకపోవడం వల్ల ఏపీట్రాన్స్‌కో దాఖలు చేసిన ప్రతిపాదనల్ని సంపూర్ణమైనవిగా భావించజాలమని పేర్కొన్నారు. వార్షిక జమాఖర్చులు మరియు వార్షిక పరిపాలన నివేదికలను వెబ్‌సైట్‌లో పెట్టవలసిందిగా లైసెన్సీని ఆదేశించాలని,అలా పెట్టిన నివేదికలపై అభ్యంతరాల ధాఖలుకు కనీసం ఒక వారం గడువు ఇవ్వాలని అభ్యంతరకారులు కమిషన్‌ను అభ్యర్థించడం జరిగింది.

**లైసెన్సుదారు సమాధానం:** ఏపీ ట్రాన్స్‌కో ప్రతి సంవత్సరం తన వార్షిక జమాఖర్చులను వెబ్‌సైట్‌లో పెడుతోంది. అంతేకాకుండా రాజ్యాంగ నిబంధనల మేరకు వాటిని శాసనసభకు శాసన మండలికి కూడా సమర్పిస్తోంది. 2007-08 నుంచి2011-12 ఆర్థిక సంవత్సరం వరకు

ప్రచురించిన వార్షిక జమాఖర్చుల నివేదిక ఏపీట్రాన్స్కో వెబ్సైట్ www.aptransco.gov.inలో అందుబాటులో ఉంటుంది.వాటిని ఇతరులెవరైనా చూడవచ్చు.లెక్కలు పూర్తయిన తర్వాత ఏపీట్రాన్స్కో వాటిని ఏపీఈఆర్సికి, గణాంకాలు మరియు కార్యక్రమాల అమలు మంత్రిత్వశాఖకు, కేంద్ర గణాంక సంస్థకు,ఏజీకి,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటస్టిక్స్కు సమర్పించడం జరుగుతుంది.జమాఖర్చుల విషయంలో ఏపీట్రాన్స్కో పారదర్శకంగా ఉంది. ఈ లెక్కలన్నీ కంపెనీ చట్టాల నిబంధనలకు అనుగుణంగా ఏజీ కార్యాలయం మరియు బయటి ఆడిటర్లచేత తనిఖీ చేయించబడినవే కాబట్టి,ఏపీ శాసన సభకు సమర్పించినవే కాబట్టి వాటిని ప్రజలకు తెలియకుండా దాచాల్సిన అవసరం లేదు.వార్షిక జమాఖర్చుల వివరాలను ఎప్పుడు ఎవరికి సమర్పించినదీ దిగువ పట్టికలో ఇవ్వడం జరిగింది.

**పట్టిక నెం.4.1:** వార్షిక జమాఖర్చుల స్థాయి వివరాలు

| **వార్షిక లెక్కల సంవత్సరం** | **వార్షిక సర్వసభ్య సమావేశం ఆమోదించిన తేదీ** | **రాష్ట్ర శాసనసభ/ మండలికి సమర్పించిన తేదీ** |
|---|---|---|
| 1998-99 | 01.06.2002 | 29.03.2003 |
| 1999-2K | 31.03.2003 | 27.09.2003 |
| 2000-01 | 09.07.2003 | 28.07.2004 |
| 2001-02 | 29.10.2003 | 28.07.2004 |
| 2002-03 | 28.04.2004 | 28.07.2004 |
| 2003-04 | 20.01.2005 | 03.10.2005 |
| 2004-05 | 09.01.2006 | 29.08.2006 |
| 2005-06 | 29.09.2006 | 15.12.2006 |
| 2006-07 | 20.09.2007 | 20.11.2007 |
| 2007-08 | 19.09.2008 | 02.12.2008 |
| 2008-09 | 30.09.2009 | 26.02.2010/ 02.03.2010 |
| 2009-10 | 29.09.2010 | 16-12.2010 |
| 2010-11 | 20.09.2011 | 05.12.2011/ 04.12.2011 |
| 2011-12 | 31.12.2012 | 14.06.2013/ 20.06.2013 |
| 2012-13 | 30.11.2013 | **వార్షిక జమా ఖర్చులు ముద్రణలో ఉన్నాయి** |

**కమిషన్ అభిప్రాయం:** 2007-08 నుంచి2011-12 ఆర్థిక సంవత్సరం వరకు వార్షిక జమాఖర్చుల వివరాలను తన వెబ్సైట్లో పెట్టినట్టు ఏపీట్రాన్స్కో పేర్కొనడం జరిగింది.2012-13 ఆర్థిక సంవత్సరం వరకు వార్షిక జమాఖర్చుల వివరాలు వెబ్సైట్లో

ఉన్నట్టు కమిషన్ గుర్తించింది.

అయినప్పటికీ, ప్రతి ఏడూ సెప్టెంబర్ 30వ తేదీలోగా వార్షిక జమాఖర్చులకు సాధారణ సర్వసభ్య సమావేశం ఆమోదం పొంది,వాటిని ప్రచురించవసిందిగా ఏపీట్రాన్స్‌కోకు సలహా ఇవ్వడం జరిగింది.

**విషయం:** నిర్వహణ వ్యయం(ఓ&ఎమ్) ట్రూఅప్

39. ఆడిట్ చేయబడిన లెక్కల ఆధారంగానే నిర్వహణ వ్యయాలను ట్రూఅప్ చేయాలని,అయితే లైసెన్సీ ఆడిట్ చేయబడిన లెక్కల్ని సమర్పించలేదని ఏపీఫెర్రో అల్లాయిస్ ఉత్పత్తిదారుల సంఘానికి చెందిన శ్రీ ఎం.ఆర్. ప్రసాద్ తదితరులు పేర్కొన్నారు.పైగా, టారిఫ్ నిబంధనల ప్రకారంఈ ఓఅండ్ ఎం వ్యయాలు 'అదుపుచేయదగిన ఖర్చులు'కేటగిరి కిందకి వస్తాయి.ఈ లెక్కల్లో తేడాలను ట్రూఅప్‌గా అనుమతించడం జరగదు. కేవలం అనూహ్య కారణాల వల్ల వచ్చిన తేడాలను మాత్రమే ట్రూఅప్‌గా పరిగణించడం జరుగుతుంది. ఇంధన వ్యయం పెరుగుదల, ప్రయాణ మరియు వాహనాల అద్దె ఖర్చులు పెరగడం,ఆర్ అండ్ ఎం ఖర్చులు పెరగడం వంటివి ఎట్టిపరిస్థితుల్లోనూ ఈ కారణాల కిందకు రావు. అంతేకాకుండా కరువు భృతి(డీఏ)పెరుగుదల మరియు నూతన నియామకాలను 2వ బహుళ వార్షిక టారిఫ్(ఎంవైటీ)లో పరిశీలించడం, ఆ మేరకు ఆ ఉత్తర్వులో పెంపును అనుమతించడం జరిగింది.వేతన సవరణ కారణంగా సిబ్బంది వ్యయం పెరగడాన్ని కమిషన్ పరిశీలించ వలసి ఉందని, కేవలం మూతవేతనంలో సరసమైన పెరుగుదలనే అనుమతించాలని ప్రసాద్ ప్రభృతులు పేర్కొన్నారు.

**లైసెన్సీ సమాధానం:** ఉద్యోగుల డీఏ పెరగడం, వేతన సవరణలనేవి లైసెన్సుదారు నియంత్రణలో లేని విషయాలు.ఒక సర్క్యూట్ కిలో మిటరుకు ఏపీ ట్రాన్స్‌కోకు అయ్యే వాస్తవ నిర్వహణ ఖర్చు 2వ నియంత్రణ వ్యవధికి సీఈఆర్‌సీ ఆమోదించిన నిర్వహణ ఖర్చులో 50%కంటే తక్కువ ఉంది.అందువల్ల ఏపీట్రాన్స్‌కో ప్రతిపాదించిన నిర్వహణ వ్యయాన్ని సీఈఆర్‌సీ 3వ నియంత్రణ వ్యవధి నిబంధనలతో పోల్చడం సరికాదు. గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు వంటి పొరుగు రాష్ట్రాల్లోని విద్యుత్ పంపిణీ సంస్థల నిర్వహణ వ్యయంతో పోలిస్తే ఏపీ ట్రాన్స్‌కో వాస్తవ నిర్వహణ వ్యయం చాలా తక్కువని తెలియజేయడం జరిగింది.

**కమిషన్ అభిప్రాయం:**

1) నిర్వహణ వ్యయంలో భాగమైన ఉద్యోగుల ఖర్చును 2006నాటి 1వ నిబంధన మేరకు తగ్గించవలసిఉంది.అయితే, ఏపీట్రాన్స్‌కో తన సిబ్బంది ప్రణాళికను సమర్పించడం, నిబంధన మేరకు కమిషన్ దాన్ని ఆమోదించడం జరిగే వరకు కమిషన్ మూడు అంశాల ఆధారంగా 3వ నియంత్రణ వ్యవధిలోని ప్రతి సంవత్సరానికి సిబ్బంది వ్యయాన్ని అంచనా వేయవలసి ఉంటుంది.అవి(1) 2వ నియంత్రణ వ్యవధిలో ఉద్యోగులపై వాస్తవంగా చేసిన ఖర్చును పరిగణనలోకి తీసుకోవడం,(2)2014-15ఆర్థిక సంవత్సరంలో బకాయి ఉన్న వేతన సవరణను పరిగణనలోకి తీసుకోవడం,(2) ద్రవ్యోల్బణం సర్దుబాటు(డీఏ)ను పరిగణనలోకి తీసుకోవడం.

2) నిర్వహణ వ్యయంలో మరో కీలకాంశమైన పరిపాలన & సాధారణ (ఏఅండ్‌జీ) వ్యయం అంచనాలను 3వ నియంత్రణ వ్యవధిలోప్రతి సంవత్సరానికి సమర్పించాలని కమిషన్ అభిప్రాయపడుతోంది. ఇందుకోసం మొదట ఏపీట్రాన్స్‌కో ప్రధాన కార్యాలయం కమిషన్ వ్యయంలో ఎస్ఎల్‌డీసీకి కేటాయించిన దాన్ని వాస్తవ ఏఅండ్‌జీ కలిపి వచ్చిన దానిని ఉద్యోగుల వ్యయం నుంచి తీసివేయడం ద్వారా 2008-09నుంచి 2012-13 ఆర్థిక సంవత్సరం వరకు ఏఅండ్ జీ వ్యయాన్ని తగ్గించాలని కమిషన్ భావిస్తోంది. ఇలా చేయడం వల్ల వచ్చిన మొత్తం 3వ నియంత్రణ వ్యవధిలో ఏఅండ్‌ఈ వ్యయాల అంచనాకు ఆధారంగా ఉపయోగపడుతుంది. ఆ తర్వాత చరిత్రాత్మక కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ (సీపీఐ) మరియు (హోల్‌సేల్ ప్రైస్ ఇండెక్స్, (డబ్ల్యూపీఐ) ఆధారంగా 9.2% పెంపుదలను అమలు చేయాలి.

3) రిపేర్స్&మెయింటెనెన్స్ (ఆర్ అండ్ ఎం) వ్యయానికి సంబంధించి దరఖాస్తుదారు దాఖలు చేసిన ప్రతిపాదనలను పరిశీలించిన తర్వాత కమిషన్ దరఖాస్తుదారు చూపిన అంశాలను ఆమోదిస్తుంది.

4) ఏపీట్రాన్స్‌కో దాఖలు చేసిన2వ నియంత్రణ వ్యవధి వ్యయం యొక్క ట్రూఅప్‌కు సంబంధించిన అంశాలను ఈ ఉత్తర్వులోని రెండో అధ్యాయంలో చర్చించడం జరిగింది.

## విషయం: అవాస్తవిక ఉత్పాదక సామర్థ్యాలు

40. 2వ నియంత్రణ వ్యవధికి అంటే 2009-10 నుంచి 2013-14ఆర్థిక సంవత్సరం వరకు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాలను ఏపీట్రాన్స్‌కో 13,973 మెగావాట్ల(2009-10) నుంచి 20,222 మెగావాట్ల (2013-14) వరకు చూపించగా, కమిషన్ ఉత్పత్తి సామర్థ్యాలను 13,744 మెగావాట్ల (2009-10) నుంచి 21,222మెగావాట్ల(2013-14) వరకు ఖరారు చేసిందని, వాటికి అనుగుణంగా 2వ నియంత్రణ వ్యవధికి ఎస్ఎల్‌డీసీ చార్జీలను ఖరారు చేసిందని శ్రీ ఎం.వేణుగోపాలరావు, శ్రీ టి.హరీశ్‌రావు,శ్రీ గాదె దివాకర్, శ్రీ ఎం.తిమ్మారెడ్డి తదితరులు పేర్కొన్నారు. అయితే,2013-14 ఆర్థిక సంవత్సరానికి సవరించిన ఉత్పత్తి సామర్థ్యాన్ని 16,121మెగావాట్లుగా ఏపీట్రాన్స్‌కో తన తాజా ప్రతిపాదనల్లో పేర్కొంది.దీన్ని బట్టి 2వ నియంత్రణ వ్యవధి చివరినాటికి ఏపీట్రాన్స్‌కో పేర్కొన్న ఉత్పత్తి సామర్థ్యం 4101మెగావాట్లు, కమిషన్ ఖరారు చేసిన ఉత్పాదక సామర్థ్యం5101మెగావాట్లు పెరిగాయని నిర్ధారణ అవుతోంది.

**లైసెన్సుదారుని సమాధానం:** భవిష్యత్ స్థాపిత ఉత్పత్తి సామర్థ్యాల ఆధారంగా డిస్కంలు 2వ నియంత్రణ వ్యవధికి ఉత్పత్తి సామర్థ్యాలను పేర్కొనడం జరిగింది. 3వ నియంత్రణ వ్యవధికిగాను డిస్కంలు కాకతాళీయంగా వచ్చిన పీక్ డిమాండ్‌ను 2013-14 ఆర్థిక సంవత్సరపు కాంట్రాక్టు ఉత్పత్తి సామర్థ్యంగా పేర్కొనడం,ఏపీట్రాన్స్‌కో దానిని విద్యుత్ ప్రసార వ్యయ ప్రతిపాదనలకోసం ఉపయోగించుకోవడం జరిగింది.

**కమిషన్ అభిప్రాయం:**ఎస్ఎల్‌డీసీ యొక్క వార్షిక ఫీజు మరియు నిర్వహణ వ్యయాలను రాబట్టడమే ఈ కసరత్తు ఉద్దేశం.యూనిట్ చార్జీలను నిర్ణయించడం కోసం మొత్తం ఉత్పత్తి

సామర్థ్యాన్ని పరిగణనలోకి తీసుకోవాలని 2006నాటి 1వ నిబంధనలోని 4.4 అధికరణ నిర్దేశిస్తోంది. పైన చెప్పిన 16,121మెగావాట్లు కాకతాళీయంగా వచ్చిన పీక్ డిమాండే కాని ఉత్పత్తి సామర్థ్యం కాదు.

**విషయం:ఎస్‌ఎల్‌డీసీ నిర్వహణ వ్యయాలు మరియు వార్షిక ఫీజు, నిర్వహణ చార్జీల ఖరారు**

41. శ్రీఎం.వేణుగోపాలరావు తదితరులు ఈ విధంగా పేర్కొనడం జరిగింది.

1) ప్రతిపాదిత ఉత్పత్తి సామర్థ్యం ఆధారంగా ఎస్‌ఎల్‌డీసీ నిర్వహణ వ్యయాలను రూపొందించడం జరిగింది. 2వ నియంత్రణ వ్యవధిలో ఉత్పాదక సామర్థ్యం అదనంగా 5101మెగావాట్లు పడిపోయిందని గుర్తించడం జరిగింది.అంటే అత్యధిక ఎస్‌ఎల్‌డీసీ వార్షిక ఫీజు మరియు నిర్వహణ చార్జీలను కమిషన్ అనుమతించిందని ఎస్‌ఎల్‌డీసీ వాటిని వసూలు చేసిందని అర్థం.ఫలితంగా గత ఐదేళ్లలో కమిషన్ రూ.175.47కోట్లకు అనుమతి ఇస్తే, ఎస్‌ఎల్‌డీసీ రూ.193.62 కోట్లు రాబట్టుకోగలిగింది.ఈ పెరుగుదలకు ప్రధాన కారణం ఏపీట్రాన్స్‌కో చెప్పినట్టు 2012-13 ఆర్థిక సంవత్సరంలో ఓపెన్ యాక్సెస్ వినియోగదారుల సంఖ్య పెరగడమే.అయితే,2009,మార్చి 20వ తేదీన జారీ చేసిన ఉత్తర్వులో కమిషన్ అనుమతించిన వ్యయంతో పోలిస్తే అదే కాలానికి ఎస్‌ఎల్‌డీసీ చేసిన వ్యయం రూ.41.33 కోట్లు ఎక్కువ అయింది.ఓ& ఎం వ్యయంలో వచ్చిన తేడాలో 85% వరకు సిబ్బంది వ్యయం పెరగడం, ప్రత్యేకించి 2010-11ఆర్థిక సంవత్సరంలో వేతన సవరణ జరగడం వల్ల వచ్చిందేనని ఏపీట్రాన్స్‌కో వివరించడం జరిగింది.ఈ అదనపు వ్యయాన్ని ఎస్‌ఎల్‌డీసీ భరించదా?అదనపు భారం వినియోగదారులపై రుద్దబడుతుందా? 3వ నియంత్రణ వ్యవధిలో ఎస్‌ఎల్‌డీసీ వార్షిక ఫీజు మరియు నిర్వహణ చార్జీల పెంపుదలను తగ్గించడానికి వీలుపడదా?

2) స్వాభావికంగా ఎస్‌ఎల్‌డీసీ పని ఆన్‌లైన్‌లోనే కాబట్టి, ఉత్పాదక సామర్థ్యం పెరిగినా దాని నిర్వహణ ఖర్చులు పెరగడం,తదనుగుణంగా మానవ వనరుల అవసరం పెరగడం జరగకపోవచ్చు. వేతన బిల్లు సహా ఓ&ఎమ్ వ్యయం కమిషన్ నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా ఉండాల్సిన అవసరం ఉంది.ఒకవేళ ఎస్‌ఎల్‌డీసీ కోరిన ప్రకారంఅదనపు ఓ&ఎం ఖర్చును నిబంధనలను పట్టించుకోకుండా కమిషన్ అనుమతించినట్టయితే అప్పుడింక ఇలాంటి అదనపు వ్యయానికి పరిమితులు ఉండవు.

3) 2014 ఏప్రిల్ 1 నుంచి చెల్లించవలసి ఉన్న వేతన సవరణ బకాయిలను చేర్చకుండానే 3వ నియంత్రణ వ్యవధికి మూలధన వ్యయాన్ని రూ.91.79కోట్లుగా పేర్కొనడం జరిగింది.2వ నియంత్రణ వ్యవధిలో ఎస్‌ఎల్‌డీసీ అదనపు వ్యయం చేసిన దృష్ట్యా 3వ నియంత్రణ వ్యవధికి అది ప్రతిపాదించిన వ్యయాన్ని కుదించాల్సిన అవసరం ఉంది. ఎస్‌ఎల్‌డీసీ ప్రతిపాదిత ఆధునికీకరణ అవసరాలను జాగ్రత్తగా పరిశీలించిన తర్వాత ఈ కుదింపు జరపాలి.ఈ విషయాలన్నింటినీ దృష్టిలో పెట్టుకుని 3వ నియంత్రణ వ్యవధికిగాను ఎస్‌ఎల్‌డీసీ ప్రతిపాదించిన అత్యధిక వార్షిక ఫీజు మరియు నిర్వహణ చార్జీలను గణనీయంగా తగ్గించవలసిన అవసరం ఉంది.

## లైసెన్సుదారు సమాధానం:

1) 2006నాటి 1వ నిబంధన(రాష్ట్రలోడ్ డిస్పాచ్ సెంటర్ ద్వారాఫీజు మరియు చార్జీల వసూలు) ప్రకారం ఎస్ఎల్‌డీసీ చార్జీలు రెండు రకాలుగా ఉంటాయి. వాటిలో ఒకటి మూలధన పెట్టుబడిని మరియు మూలధన వ్యయాన్ని వడ్డీతో సహా రాబట్టుకోవడానికి వసూలు చేసే వార్షిక ఫీజు కాగా రెండవది ఉద్యోగుల ఖర్చులు, ఏ& జి వ్యయం, ఆర్ & ఎం ఖర్చులు తదితర ఖర్చులను రాబట్టుకోవడానికి వసూలు చేసే నిర్వహణ చార్జీలు.

2) టారిఫ్ ఆర్డర్‌లో ఆమోదించబడిన మూలధన వ్యయంలో అసలు చెల్లింపు మరియు ఒక సంవత్సరంలో పెట్టిన పెట్టుబడులపై వడ్డీ చెల్లింపులతో పాటు గత పెట్టుబడులపై మిగిలిపోయిన మూలధన వ్యయం కలిసి ఉంటాయి. అయితే 2వ నియంత్రణ వ్యవధిలో ఈఎంఎస్/ఎస్‌సీఏడీఏ వ్యవస్థ ఆధునికీకరణ ఆలస్యం అయింది. దక్షిణ భాగస్వామ్య రాష్ట్రాల (కర్ణాటక, తమిళనాడు, కేరళ) సమన్వయంతో ఆర్కిటెక్చర్‌ను ఖరారు చేయడంలో జాప్యం,టెలికాం కమ్యూనికేషన్ నెట్ వర్క్‌ను అభివృద్ధి చేయడంలో జరిగిన ఆలస్యం దీనికి కారణాలు. అందువల్లే కమిషన్ ఆమోదించిన మూలధన వ్యయం కంటే వసూలయిన మూలధన వ్యయం తక్కువగా ఉంది. కాగా, ప్రధాన ఎస్ఎల్‌డీసీలో ప్రస్తుతం ఉన్న ఈఎంఎస్/ఎస్‌సీఏడీఏ వ్యవస్థ ఆధునికీకరణ, తిరుపతిలో బ్యాక్ అప్ ఎస్ఎల్‌డీసీ ఏర్పాటు పనులు పురోగతిలో ఉన్నాయి. దీనికి సంబంధించిన పెట్టుబడులను 3వ నియంత్రణ వ్యవధిలో చూపడం జరిగింది. లైసెన్సుదారు నియంత్రణలో లేని ద్రవ్యోల్బణం (డీఏ) ప్రభావం, వేతన సవరణ వంటి కారణాల వల్ల సిబ్బంది వ్యయాలు పెరిగాయి. 2వ నియంత్రణవ్యవధిలో వాస్తవ ఖర్చులు, ఖర్చులు–రాబడికి మధ్య తేడా, కమిషన్ ఆమోదించిన ఆదాయం వివరాలను ఏపీట్రాన్స్‌కో 3వ నియంత్రణ వ్యవధికి చెందిన ఏఆర్ఆర్‌లో పేర్కొనడం జరిగింది.

3) గ్రిడ్ నిర్వహణ సమర్థవంతంగా ఉండాలంటే ఇంధన వనరుల అభివృద్ధిలో సంక్లిష్టమైన వివిధ అంశాలను సమర్థంగా నిర్వహించాల్సిన అవసరం ఉంది. గ్రిడ్‌లో సరఫరా అయ్యే విద్యుత్తు, విద్యుత్ సరఫరాలకు సంబంధించిన సమాచారాన్ని పరస్పరం అందజేసుకోవడం, ఉత్పత్తిదారులు,మార్కెటీర్లు, ప్రసార కంపెనీల యజమానులు, కొనుగోలుదారులు, ఇతరుల మధ్య జరిగే ఆర్థిక లావాదేవీలు వంటివి సమర్థంగా నిర్వహించాల్సిన అంశాలు. ఈ మూడు అంశాల నిర్వహణలో వాటిని మెరుగుపరచడంలో లోడ్ డిస్పాచ్ సెంటర్‌లు(ఎల్‌డీసీలు)కీలక భూమిక పోషిస్తాయి. కాబట్టి లోడ్ డిస్పాచింగ్ అనేది అత్యుత్తమమైన, ప్రత్యేకమైన కార్యకలాపం. గ్రిడ్ పరిమాణం, ఉత్పత్తిదారులు, ఓపెన్ యాక్సెస్ వినియోగదారుల సంఖ్యపై లోడ్ డిస్పాచ్ కార్యకలాపాల స్థాయి ఆధారపడి ఉంటుంది. అందువల్ల, గ్రిడ్ పరిమాణం,ఉత్పాదక సామర్థ్యాలు పెరిగితే మానవ వనరుల అవసరం కూడా పెరుగుతుంది.

## కమిషన్ అభిప్రాయం:

వసూళ్లలో రూ. 18 కోట్ల పెరుగుదల ఓపెన్ యాక్సెస్ చార్జీల పెంపుదల వల్ల వచ్చిందే కానీ వార్షిక ఫీజు మరియు చార్జీలు పెంచడం వల్ల వచ్చింది కాదు. ఉత్పాదక సామర్థ్యం ఆధారంగా

ఈ చార్జీలను లెక్కించడం జరిగింది. 2013-14లో అంచనా వేసిన ఉత్పత్తి జరగకపోయినా చార్జీలను పెంచలేదు.

42. వివిధ కారణాల వల్ల ఉత్పత్తి సామర్థ్యానికి వాస్తవంగా సరఫరా అయ్యే విద్యుత్ పరిమాణానికి మధ్య తేడాలు వచ్చే అవకాశం ఉంది. ఈ కారణాల్లో కొన్ని(జలవిద్యుత్ కేంద్రాల్లో నీటి సరఫరా వంటివి)మన నియంత్రణలో లేనివి ఉంటాయి. అదనపు రాబడి లేదా తక్కువ రాబడులను ట్రూయింగ్అప్ మెకానిజంలో సర్దుబాటు చేయడం జరుగుతుంది. నిర్వహణ చార్జీలను రాబట్టుకోవడానికి ఉద్దేశించిన ఓ&ఎం ఖర్చులో భాగమైన సిబ్బంది వ్యయాన్ని 2006నాటి 1వ నిబంధనకు అనుగుణంగా నిర్ధారించాల్సి ఉంది. 2వ నియంత్రణ వ్యవధి ట్రూయింగ్అప్ సమయంలో, దాఖలు చేసిన ప్రతిపాదనలను క్షుణ్ణంగా పరిశీలించినమీదట 3వ నియంత్రణ వ్యవధికి ఆమోదం తెలిపేటప్పుడు సిబ్బంది వ్యయాన్ని నిబంధన మేరకు ఖరారు చేయాల్సి ఉంటుంది.

## విషయం:2013-14 సంవత్సరంలోఎస్ఎల్డీసీ పనితీరు

43. ఏపీట్రాన్స్కో దాఖలు చేసిన ప్రతిపాదనల్లో 2013-14 సంవత్సరంలో ఎస్ఎల్డీసీ పనితీరుకు సంబంధించిన వివరాలేమీ లేవని,అందువల్ల ఆ ప్రతిపాదనలు సంపూర్ణమైనవి కావని శ్రీఎం.వేణుగోపాలరావు తదితరులు పేర్కొన్నారు.

**లైసెన్సుదారుని సమాధానం:** 3వ నియంత్రణ వ్యవధిలో 2013-14 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఏఆర్ఆర్లో పేర్కొన్న సవరించిన మూలధన పెట్టుబడులు రూ. 15.87కోట్లు కాగా, నిర్వహణ వ్యయం రూ. 58.12కోట్లు.

### కమిషన్ అభిప్రాయం:

దరఖాస్తుదారు దాఖలు చేసిన ప్రతిపాదనల్లోని 16 మరియు 25 పేజీల్లో ఖర్చు వివరాలు పొందుపరచడం జరిగింది. 2012-13ఆర్థిక సంవత్సరం వరకు రాబడి వివరాలు 13వ పేజీలో పేర్కొనడం జరిగింది.

# అధ్యాయం-5

## ప్రతిపాదనలపై కమిషన్ విశ్లేషణ మరియు నిర్ణయాలు

### విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం

44. వార్షిక ఫీజు మరియు నిర్వహణ చార్జీల విధింపు కోసం కమిషన్ ఏపీ ట్రాన్స్‌కో దాఖలు చేసిన ఉత్పత్తి సామర్థ్యం వివరాలను పరిశీలించడం జరిగింది. 3వ నియంత్రణ వ్యవధి కోసం ఏపీట్రాన్స్‌కో సమర్పించిన సామర్థ్య విస్తరణ ప్రణాళిక సమంజసంగానే ఉందని భావించడం జరిగింది. దాంతో ఎస్‌ఎల్‌డీసీ వార్షిక ఫీజు మరియు నిర్వహణ చార్జీల లెక్కింపు కోసం కమిషన్ దానినే పరిగణనలోకి తీసుకోవడం జరిగింది.

45. 3వ నియంత్రణ వ్యవధికి చివరినాటికి ఉత్పాదక సామర్థ్యం 27,782మెగావాట్లకు చేరుకోవచ్చని ఏపీట్రాన్స్‌కో పేర్కొనడం,దానిని కమిషన్ ఆమోదించడం జరిగింది. కమిషన్ నిర్ధారించిన సామర్థ్యం వివరాలను పట్టిక 5.1లో ఇవ్వడం జరిగింది. ఏపీట్రాన్స్‌కో దాఖలు చేసిన పూర్తి వివరాలు(ఉత్పాదక కేంద్రంవారీ సామర్థ్యం వివరాలు(మెగావాట్లలో) సంవత్సరం వారీ) మరియు కమిషన్ ఆమోదించిన వివరాలు అనుబంధం–డిలో ఉన్నాయి.

**పట్టిక సంఖ్య. 5.1:** ఏపీఈఆర్‌సీ: అంచనావేసిన ఉత్పాదక సామర్థ్యాలు(మెగావాట్లలో)

| క్రమ | విద్యుత్ కేంద్రం | 2014-15 | 2015-16 | 2016-17 | 2017-18 | 2018-19 |
|---|---|---|---|---|---|---|
| I | ఏపీ జెన్‌కో | 11330 | 11449 | 11449 | 12050 | 12790 |
| a) | థర్మల్ | 7252 | 7252 | 7252 | 7853 | 8593 |
| b) | హైడల్ | 4078 | 4197 | 4197 | 4197 | 4197 |
| II | కేంద్ర ఉత్పాదక కేంద్రాలు | 3669 | 3669 | 4372 | 4477 | 4477 |
| III | సంయుక్త రంగం | 57 | 57 | 57 | 57 | 57 |
| IV | ఐపీపీలు | 2426 | 2426 | 2426 | 2426 | 2426 |
| V | ఇతరులు (ఎన్‌సీఈ, ఎంపీపీలు పవన, మినీ హైడల్స్, మొదలైనవి) | 3606 | 5859 | 6576 | 6993 | 7360 |
| VI | ఓపెన్ యాక్సెస్ ఉత్పాదకులు | 672 | 672 | 672 | 672 | 672 |
| | మొత్తం | 21760 | 24132 | 25552 | 26675 | 27782 |

## మూలధన పెట్టుబడులు

46. 3వ నియంత్రణ వ్యవధిలోని ప్రతి సంవత్సరానికి ఎస్ఎల్‌డీసీ కార్యకలాపాల కోసం ఏపీ ట్రాన్స్‌కో దాఖలు చేసిన పెట్టుబడి ప్రతిపాదనలను కమిషన్ పరిశీలించడం జరిగింది. ఎస్ఎల్‌డీసీ కార్యకలాపాల కోసం ప్రతిపాదించిన పెట్టుబడుల్లో అధిక భాగం టెలికమ్యూనికేషన్లవే. అంతర్రాష్ట్ర ప్రాజెక్టుల అమల్లో విపరీత జాప్యం జరిగిన 2వ నియంత్రణ వ్యవధిలో ఆమోదించబడిన మూలధన పెట్టుబడులను, వాస్తవ పెట్టుబడులను పరిశీలించిన మీదట ప్రతిపాదిత మూలధన వ్యయాన్ని కమిషన్ తగ్గించడం జరిగింది. అలాగే,ఎస్ఎల్‌డీసీయొక్క టెలికమ్యూనికేషన్ కార్యకలాపాలకు సంబంధించిన పెట్టుబడి మొత్తాన్ని పరిమితం చేయడం జరిగింది. ఈబీసీకి కేటాయించిన రూ. 0.79కోట్లు సరిపోవని గుర్తించి అదనపు కేటాయింపులు చేయడం జరిగింది. ఈ రూ0.79కోట్లను రూ. 2కోట్లకు పెంచడం జరిగింది. 3వ నియంత్రణ వ్యవధి మొత్తానికి ఎస్ఎల్‌డీసీ వ్యాపారంలో పెట్టుబడిని రూ. 88.94కోట్లుగా ఏపీట్రాన్స్‌కో ప్రతిపాదించగా, కమిషన్ దానిని రూ. 48.81కోట్లుగా ఖరారు చేసింది. వివరాలు పట్టిక5.2లో ఇవ్వడం జరిగింది. కమిషన్ ఆమోదించిన పెట్టుబడి ప్రణాళిక వివరాలు అనుబంధం–ఎఫ్‌లో పొందుపరచడం జరిగింది.

**పట్టిక సంఖ్య. 5.2: ఏపీట్రాన్స్‌కో ప్రతిపాదించిన సంవత్సరం వారీ పెట్టుబడి మరియు కమిషన్ ఆమోదించిన పెట్టుబడి (రూ.కోట్లలో)**

| సంవత్సరం | 2014-15 | 2015-16 | 2016-17 | 2017-18 | 2018-19 | మొత్తం |
|---|---|---|---|---|---|---|
| ఏపీ ట్రాన్స్‌కో ప్రతిపాదన ప్రకారం | 42.04 | 15.63 | 15.24 | 15.15 | 0.88 | 88.94 |
| ఏపీఈఆర్‌సీ ఆమోదించినది | 12.30 | 11.51 | 9.34 | 9.52 | 6.14 | 48.81 |

## మూలధన వ్యయం

47. మూలధన వ్యయాన్ని కమిషన్ ఈ కింది అంశాల ఆధారంగా లెక్కించింది.

ఎ) 2006నాటి 1వ నిబంధన ప్రకారం మూలధన వ్యయం లెక్కింపులో పరిగణనలోకి తీసుకున్న పెట్టుబడిపై వడ్డీరేటు (ఎ) బ్యాంకురేటు కంటే 150% తక్కువగా లేదా (బి) మూలధనంపై వాస్తవ వడ్డీ రేటు కంటే తక్కువగా ఉండాలి. ప్రస్తుతం బ్యాంకు రేటు ఏడాదికి 9% ఉంది. దీన్ని 150% చేస్తే ఏడాదికి 13.5% అవుతుంది. ఏపీట్రాన్స్‌కో తీసుకున్న రుణంపై వడ్డీ ఏడాదికి 12%. పై నిబంధన ప్రకారం మూలధన వ్యయాన్ని లెక్కించడానికి ఈ 12శాతాన్ని పరిగణనలోకి తీసుకోవడం జరిగింది. గత నియంత్రణ వ్యవధుల్లో మిగిలిన పెట్టుబడులపై మూలధన వ్యయాన్ని లెక్కించడం కోసం ఆయా నియంత్రణ వ్యవధుల్లో ఆమోదించిన వడ్డీ రేటును పరిగణనలోకి తీసుకోవడం జరిగింది.

బి) గత నియంత్రణ వ్యవధులలో కమిషన్ ఆమోదించిన మేరకు పెట్టుబడులు రావడం జరగలేదు. 3వ నియంత్రణ వ్యవధికి మూలధన వ్యయాన్ని లెక్కించడం కోసం కమిషన్ గత నియంత్రణ వ్యవధిలోని వాస్తవ పెట్టుబడులను మాత్రమే అనుమతించడం జరిగింది.

సి) 2006 నాటి 1వ నిబంధన ప్రకారం పెట్టుబడిని రాబట్టుకోవడానికి 10 సంవత్సరాలు గడువుగా నిర్ణయించడం జరిగింది.

48. 3వ నియంత్రణ కాలంలో రూ. 91.79కోట్ల మూలధన వ్యయాన్ని రాబట్టాలని ఏపీట్రాన్స్‌కో ప్రతిపాదించింది. కమిషన్ లెక్కల ప్రకారం 3వ నియంత్రణ కాలంలో వసూలయ్యే మూలధన వ్యయం ఏపీట్రాన్స్‌కో ప్రతిపాదించినట్టు రూ. 91.79కోట్లు కాకుండా రూ. 44.38కోట్లు ఉంటుంది. కమిషన్ లెక్కిగట్టిన మూలధన వ్యయం ఏపీట్రాన్స్‌కో ప్రతిపాదించినదానికంటే రూ. 47.41కోట్లు తక్కువ. ఏపీట్రాన్స్‌కో సమర్పించిన సంవత్సరం వారీ మూలధన వ్యయం ప్రతిపాదనలు, కమిషన్ ఆమోదించిన మూలధనం వ్యయం వివరాలు పట్టిక5.3లో ఇవ్వబడ్డాయి. 3వ నియంత్రణ కాలానికి కమిషన్ లెక్కగట్టిన మూలధన వ్యయం వివరాలు పట్టక 5.4లో ఇవ్వడం జరిగింది.

**పట్టిక నం.5.3- ఏపీట్రాన్స్‌కో దాఖలు చేసిన సంవత్సరం వారీ మూలధన వ్యయం ప్రతిపాదనలు మరియు కమిషన్ ఆమోదించిన మూలధన వ్యయం (రూ.కోట్లలో)**

| సంవత్సరం | 2014-15 | 2015-16 | 2016-17 | 2017-18 | 2018-19 | మొత్తం |
|---|---|---|---|---|---|---|
| ఏపీ ట్రాన్స్‌కో ప్రతిపాదన ప్రకారం | 13.49 | 16.22 | 18.88 | 21.52 | 21.68 | 91.79 |
